# మహిళలు చైతన్యమై సంఘటితం కావాలి




**మిర్యాలగూడ నవభూమి, మే 22:-,**మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నేడు చైతన్యమైన సమాజం కోసం సంఘటితమై మహిళల పట్ల జరుగుతున్న దాడులను ఎదిరించేందుకు పోరాట మార్గం లో నడుచుకోవాలని భారతీయ మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ అన్నారు. గురువారం మిర్యాలగూడ కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా సమైక్య అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఉద్దేశించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై అనేక దాడులు చేస్తూ అత్యాచారాలకు గురైన అన్నారు. నియోజకవర్గ మహిళా సమాఖ్య అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ మాట్లాడుతూ భారతీయ మహిళా సమైక్య గ్రామ గ్రామాన మహిళలను చైతన్యం చేసినందుకు కృషి చేస్తుందని అందుకు మహిళలు సహకరించాలని కోరారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో స్త్రీ జాతిని ఇంకా అవమానాలకు గురి చేస్తూ మానభంగం, అత్యాచారాలు చేసి చంపడం ఘోర%శీ% అన్నారు. మహిళలు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయమని గ్రామాలలోనే మహిళలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఎస్కె షమీం, సహాయ కార్యదర్శి ఎర్రమధ సులోచన, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మకొండ అంజమ్మ, కార్యవర్గ నాయకురాలు మచ్చ శైలజ, దామరచర్ల సిపిఐ సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## బాలికల గురుకుల కళాశాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**కాటారం డివిజన్ విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుంది.**

**ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ డిమాండ్**



**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాటారం సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో గల ఇంటర్మీడియట్ బాలికల గురుకుల కళాశాలను ఎత్తి వేయాలనే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా శాఖ ద్వారా డిమాండ్ చేశారు.గురుకులాల ద్వారా పేద వర్గాలకు ప్రాధాన్యంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతుందని,నేటి కార్పోరేట్ కళాశాలల లక్ష్యం లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడమేనని,ప్రవేట్ కాలేజీల ద్వారా ఫీజుల దోపిడీ వలన పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని,వెంటనే ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకుని కాటారంలో నడుస్తున్న బాలికల గురుకుల కళాశాలను తరలించకుండా యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు.బాలికల గురుకుల కళాశాల ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుందని,ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని,గురుకులాలను యధావిధిగా కొన సాగించాలని,పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ కమిటీ సాగర్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు..

## ఖరీఫ్ సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 22 :**2024 - 25 వానాకాలం (ఖరీఫ్) సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ మిల్లర్లకు సూచించారు.గురువారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ)వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో 2024 - 25 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం(75.40)శాతంగా ఉందని తెలిపారు అలాగే ఈ సీజన్లో (136867.080) మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందని ఇందులో కస్టమ్ మిల్లింగ్రైస్(సీఎంఆర్(91700.944) మెట్రిక్ టన్నులు కాగా(69248.894)మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తిఅయిందన్నారు.మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్ రారైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారీలక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. ఈసీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం బస్తాల అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనితెలిపారు. ఈసమీక్షసమావేశంలో డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మదా?న్, డీటీ సీఎస్లు శ్రీనివాస్, దేవా,మిల్లు అధ్యక్షులు బెల్ది వెంకన్న, బజ్జూరి జయహరి, శ్రీధర్, తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మహిళలు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ యూసుఫ్**




**మిర్యాలగూడ నవభూమి మే 22:-** పర్యావరణ పరిరక్షణకు మహిళలు సహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. గురువారం మిర్యాలగూడ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా చైతన్యనగర్ లో ఉన్న పందిర్లపల్లి చెరువు వద్ద ఉమెన్స్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యూసఫ్ మాట్లాడుతూ చెరువు కింద ఉన్న సంఘ సభ్యులచే మొక్కలు నాటడం వాటి సంరక్షణ ఆవశ్యత, విధానం గురించి తెలిపారు. చెరువులు కుంటల వద్ద మొక్కలు నాటాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా డీఎంసీ శివాజీ, టిఎంసి పి.బక్కయ్య, కమ్యూనిటి ఆర్గనైజర్, రిసోర్స్ పర్సన్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



### చేయూత పథకం పెన్షన్ల పంపిణీలో

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

◆ **పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలి ◆ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**మిర్యాలగూడ నవభూమి, మే 22:-** రాష్ట్ర ప్రభుత్వ చేయూత పథకం కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పంపిణీ చేస్తున్న పెన్షన్లలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ఒకవేళ ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ కళాభారతి మినీ రవీంద్రభారతిలో చేయూత పథకంపై నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శిల లాగిన్లలో ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలని, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతరుల పెన్షన్లను పిఎస్ల బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లను డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, అలాగే చనిపోయిన వారు ఇతర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్ లో జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉన్నాయని, వాటన్నింటిని గత నెల నుండి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన, వలస వెళ్లిన పేర్లను తొలగించడం, చనిపోయిన వారి స్థానంలో వారి భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వడం వంటివి చేసిన తర్వాత ఈ సంఖ్య రెండువేలకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు .ఈ వివరాలన్నింటినీ ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ ను నిర్వహించాలని చెప్పారు. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, రానున్న సీజన్లో వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడంతో పాటు, మొక్కలను పెంచాలని, మీఇందుకు సంబంధించి 2025- 26 సంవత్సరానికి గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు టాయిలెట్లను మంజూరు చేయడం జరుగుతుందని, అలాగే ప్రతి ఇంట్లో, ప్రతి ప్రభుత్వ సంస్థలో సోక్ పిట్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అవగాహన సదస్సులో చేయూత పెన్షన్ల అర్హత, నియమ నిబంధనలు, పెన్షన్ల పంపిణీలో పంచాయతీ కార్యదర్శుల పాటించాల్సిన నియమాలు, ఆథెంటికేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇన్చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, ఇన్చార్జి జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను

# త్వరగా పూర్తి చేయాలి

◆ **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**





**జనగామ నవభూమి ప్రతినిధి మే 22 :**అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి త్వరగాపూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్నిజిల్లాలకలెక్టర్లుఅదనపుకలెక్టర్లు, జిల్లా అధికారులతో అకాల వర్షాలు, వరిధాన్యం కొనుగోలు ఖరీఫ్ సీజన్ సన్నద్ధం అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈటెలి కాన్ఫ రెన్స్కు జనగామ జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు.ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, అకాల వర్షాలు ఇంకా రెండు మూడు రోజులపాటు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్ర మత్తంగా ఉండి జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులులేకుండాచర్యలు తీసుకోవాలని అన్నారువర్షాల కారణం గాతడిసినధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.అవసరమైన విత్తనాలు, యూరియా కొరత లేకుండా చూడాలని సూచించారు.అనంతరంరెవెన్యూ,వ్యవసాయ,మార్కెటింగ్,సివిల్ సప్లై వైద్య ఆరోగ్య శాఖ, తహసీల్దార్లతో వర్షాల నేపథ్యంలో తీసుకోవలిసిన జాగ్రత్తలపై జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్షించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మరో రెండు,మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా..వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో ముందుజాగ్రత్తలు తీసుకోవా లన్నారు మనజిల్లాకు సంబందించి దాదాపు కొనుగోలుప్రక్రియ చివరిదశలో ఉందని.ఇంకా కొనుగోలు కేంద్రాలలో ఉన్నధాన్యం తడవ కుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలన్నారుఇరిగేషన్,రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్,వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు.

### గురుకులాల ఎత్తివేత నిర్ణయాన్ని

# ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి

◆ **డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్**




**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 గురుకుల కళాశాలలను ఎత్తివేసే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులలో కార్పొరేట్ కళాశాలలకు కు దీటుగా కొద్దో గొప్పో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందుతుందని అంటే అది గురుకుల కళాశాల వల్లనే నని వాటిని అభివృద్ధి చేయాల్సింది పోయి గురుకుల కళాశాలలను ఎత్తి వేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నాడు.దీనివలన గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అటువంటి అనగార వర్గాల విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని,ఈ రోజు రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలలో లక్షల రూపాయల ఫీజుల తో పడగలెత్తి తల్లిదండ్రుల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నారని,కనీస వసతులు లేకున్నా ఫీజుల విషయంలో మాత్రం ఏమాత్రం తగ్గే పరిస్థితి కార్పొరేట్ స్థాయి కళాశాల లో లేదని,అటువంటి పరిస్థితులలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వెనుకబడిన ప్రాంతంలోని కాటారం మండల కేంద్రంలో ఉండే అటువంటి కాటారం బాలికల గురుకుల కళాశాలను ఎత్తి వేయడం పేద విద్యార్థులను పూర్తిగా ప్రభుత్వ విద్యకు దూరం చేయడమేనని అన్నారు.దీని వలన మేధస్సు కలిగిన విద్యార్థులు అటు ప్రైవేటు కళాశాలలో చేరలేక ఫీజులు కట్టే స్తోమత లేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని లక్ష రూపాయలు వెచ్చించి కళాశాల నిర్మాణం చేసి ఇప్పుడు కళాశాలలను మంచివి కాదని పేద విద్యార్థినులకు అందవలసిన విద్య కోసం కళాశాలల్ని అభివృద్ధి చేయాల్సింది పోయి ప్రభుత్వం పూర్తిగా కళాశాల లనే లేకుండా చేయడం అనేది విద్యార్థుల విజ్ఞానం పై మట్టి కొట్టడమే నని అన్నాడు.తక్షణమే ప్రభుత్వం గురుకుల కళాశాలల్ని ఎత్తి వేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎన్నో ఆశలతో పేద బిడ్డల భవిష్యత్తును మారుతాయి అని ఆశతో పేద ప్రజలంతా ఈ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించారని,ప్రభుత్వం దానికి మచ్చ వచ్చే విధంగా చేసుకోవద్దని విద్యార్థుల బంగారు భవిష్యత్తుపై గాయం చేయొద్దని ఎత్తి వేయాలను కున్న గురుకులాలను కార్పోరేట్ల కు భిన్నంగా డిజిటల్ లైబ్రరీలతో ఉండే టట్టుగా సైంటిఫిక్ విద్యను అందించే టట్టుగా విద్యారంగానికి కేటాయించే నిధుల్లోఅధిక భాగం గురుకుల కళాశాలలకు కేటాయించే విధంగా విద్యార్థుల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసే విధంగా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

◆ **జిల్లా అదనపు కలెక్టర్ రాజ్ కుమార్**

**మిర్యాలగూడ నవభూమి మే 22:-** మిర్యాలగూడ మున్సిపాలిటీలో అమృత్ -2.0 పనులు, తదితర పెండింగ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని నల్లగొండ ఇంచార్జి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ ఆదేశించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి, ఆయా పనులపై సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ పై ప్రజల స్పందన ఆదాయం, ఆస్తిపన్ను వసూళ్లపై ఆరా తీస్తూ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని కోరారు. జూన్ 2 నుండి మున్సిపాలిటీలో వంద రోజుల పారిశుద్ధ్యమను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట కమిషనర్ ఎండి.యూసుఫ్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జాఫర్, కిరణ్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరీ, టిపిఎస్ అంజయ్య ఉన్నారు.



## నాలుగు కేజీవీబీల్లో కిచెన్ గార్డెన్లో నిర్మాణ్ సంస్థ ఏర్పాటుకు కలెక్టర్ అభినందన

**జిల్లా కలెక్టర్, రిజ్వాన్ బాషా షేక్**






**జనగామ నవభూమి ప్రతినిధి మే 22 :**జిల్లాలోని నాలుగు కేజీవీభీల్లో కిచెన్ గార్డెన్లో ఏర్పాటుకు ముందు కోచ్చిన నిర్మాణ్ స%శీ%స్థను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రత్యేకంగా అభినం దించారు.ఆర్గానిక్ ఉత్పత్తుల పట్ల అవగాహన కల్పించడంతో పాటు క్షేత్రస్థాయిలో పండించిన పంట దిగుబడిని ఆహారంగా తీసుకునే అనుభూతిని విద్యార్థులకు కల్పించి%శీ%దని రాబోయే తరాన్ని ఆరోగ్యకరమైన తరంగా అభివృద్ధి చేసే సదుద్దేశంతో నిర్మణ్ సంస్థ ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని కలెక్టర్ అన్నారు. కొడకండ్ల, దేవరుప్పుల, జనగామ, లింగలఘన్పూర కేజీబివిలలో కిచెన్ గార్డెన్ను ఏర్పాటు చేయనున్న నిర్మణ్ సంస్థ ప్రతినిధులు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్లను వారి వారి ఛాంబర్లలో మర్యాద పూర్వకంగా కలిశారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నిర్మాణ్ సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి లభిస్తుందని మరిన్ని కిచెన్ గార్డెన్స్తోపాటుగా పర్యావరణ పరి రక్షక ప్రాజెక్టు లతో ముందుకు రావాలని కోరారు.జనగామ వంటి క్రొత్త జిల్లాకు సంస్థ సేవలు ఎంతగానో అవసరమని, సంస్థలోని పర్యావరణ పరిరక్షణ శాఖతో పాటు ఇతర ఉత్పత్తిరంగాలఉపాధిఅవకాశాలమెరుగుకు తోడ్పడే శాఖల సేవలనువిస్తరించాలన్నారు.ప్రస్తుతం చేపట్టిన కిచెన్ గార్డెన్ల ఏర్పాటుకు గ్రాస్ రూట్ లెవెల్ సహకారాన్ని కేజిబివి ప్రధానోపాధ్యాయుల ద్వారా అందేలా చూడాలని జిసీడిఓకు తెలియజేసారు అలాగే ఏర్పాటుపనులను డిఈవో,జిసీడి ఓలను పరిశీలించాల్సిందిగా కలెక్టర్ ఆదే శించారు.ఈసమావేశం లో కలెక్టరెట్ ఏవో మన్సుర్, జిసీడిఓ గౌసియా బేగమ్ సంస్థ ప్రతినిధులు అరుణ్ కుమార్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ నిఖిల్ పటేల్ పాల్గొన్నారు.

## పుష్కర భక్తుల కారు ఆటో ఢీ,ఇద్దరు మృతి



**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:**కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లి వస్తున్న కారు, పుష్కరాలకు వెళ్తున్న ఆటో గురువారం జాతీయ రహదారి పై భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ కు రెండు కిలోమీటర్ల సమీపంలో ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.వివరాలలోకి వెళితే హైదరాబాద్ చెందిన ఓ కుటుంబం కాళేశ్వరం లో సరస్వతి పుష్కర స్నానం ముగించు కొని కాళేశ్వరం నుండి వ్యాగనర్ కారులో భూపాలపల్లి వైపు వస్తున్న క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైనుపాక శివారు వరికొల్పల్లి గ్రామానికి చెందిన మరో కుటుంబం 10 మంది ఆటోలో పుష్కర స్నానానికి కాళేశ్వరం వైపు వెల్తుండగా కారు - ఆటో ఎదురెదురుగా ఢీ కొన్నాయి.కాగా ఈ ప్రమాదం లో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కాళ్ళకు,చేతులకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి.అలాగే కారులో ప్రయానిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలు ఆయ్యాయి.క్షతగాత్రులను అంబులెన్సులో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి తరలించగా వరికొల్పల్లికి చెందిన విష్ణు,రజిత లు మార్గ మద్యం లోనే మృతి చెందగా మరో ఇద్దరు నరసింహ,విఘ్రూత్ ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం కు తరలించారు.మిగతా క్షతగాత్రులకు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోనే చికిత్స అందిస్తున్నారు. కాటారం పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు.

## ఉపాధ్యాయుల శిక్షణను పరిశీలించిన డిఆర్పి సుదర్శన్



**మిర్యాలగూడ నవభూమి మే 22 :-** మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణను గురువారం డిఆర్పీ నూనె సుదర్శన్ సందర్శించి ఉపాధ్యాయులు అందరూ తరగతి గదిలో ఆంగ్ల భాష బోధన చేయడంలో సలహాలు సూచనలు అందించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుంది కాబట్టి ఉపాధ్యాయులు ఆ దిశగా తమ నైపుణ్యాలను పెంపొందించుకొనే విధంగా శిక్షణలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు కూడా చాలా సులభంగా ఆంగ్ల భాష నేర్చుకొనే విధంగా బోదనాభ్యసన ప్రక్రియలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్.బాలు నాయక్, ఆర్పీలు గులాం అహ్మద్, మక్బూల్ అహ్మద్, మచ్చ రఘు, సాగరయ్య, సైది రెడ్డి, తులసిరాం, అంబటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ కార్మికులకు సింగరేణి ప్రకటించిన రూ.5వేల బోనస్ తక్షణమే చెల్లించాలి



**టేకులపల్లి మే 22 నవభూమి ప్రతినిధి :** కోయగూడెం ఎల్ ఎస్ ఎన్ ఓ బి లో విధులు నిర్వహిస్తున్న బ్లాస్టింగ్, ఇతర విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు సుమారు18 మందికి సింగరేణి ప్రకటించిన లాభాల బోనస్ నేటి వరకు చెల్లించకపోవడం బాధాకరమని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కేఓసి మేనేజర్ కు కార్మికులతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 18 మంది కార్మికులు బోనస్ కు అర్హులే అయినప్పటికీ లిస్టులో పేర్లు నమోదై ఉన్నప్పటికీ, బోనస్ నేటి వరకు చెల్లించలేదని, బోనస్ చెల్లింపుపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నపించుకున్నప్పటికిని ఫలితం లేకుండా పోయిందని అన్నారు. తక్షణమే అర్హులైన కార్మికులకు బోనస్ చెల్లించని ఎడల పిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు బోనసు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొగ్గల లక్ష్మయ్య, సమ్మయ్య సంపత్, భూక్య శ్రీను, బానోతు శ్రీను, వస్త్రం, మాన్సింగ్, యాదగిరి, రత్నాచారి తదితరులు పాల్గొన్నారు.

## బాలభవన్‌లో ఉచిత డెంటల్ క్యాంప్ నిర్వహించిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సూర్యాపేట టీం







**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి, 22 మే:**సూర్యాపేట స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా బాల్ భవన్ వేసవి శిక్షణ శిబిరానికి హాజరయ్యే బాల బాలికలకు దాదాపు 300 ల మందికి ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షుడు డాక్టర్ దినేష్ కుమార్, సెక్రటరీ అరుణ్ కుమార్, డాక్టర్ మహేష్ , డాక్టర్ చందన, పాల్గొని దంత పరీక్షలు నిర్వహించి టూత్ బ్రష్,టూత్ పేస్ట్ ను ఉచితంగా అందించారు.అనంతరం డాక్టర్ దినేష్ మాట్లాడుతూ పిల్లలంతా ఉదయం రాత్రి పడుకునే ముందు బ్రష్ చేయాలని, మూడు నుండి ఆరు నెలల లోపే బ్రష్ ని మారుస్తూ ఉండాలని, ఏదైనా ఆహారం తిన్న వెంటనే నీటితో పుక్కిలించాలని, బ్రష్ చేసేటప్పుడు సర్కులర్ గా దంతాలు తోమాలని, జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు ఉంటేనే ఆరోగ్యం ఉంటుందని తదితర అంశాలు పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం జిల్లా బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణా రెడ్డి, మాట్లాడుతూ పేరెంట్స్ కి అవగాహన లేక, వీలు పడక, పేదరికం కారణంగా కూడా ఏడాదికి ఒక్కసారి కూడా దంత పరీక్షలు చేయించడం లేదని, అందువల్ల పిల్లల్లో దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని,వేసవిలో పలు ప్రాంతాల నుండి క్యాంప్ కి విచ్చేసే బాల బాలికలకు బాల్ భవన్ తరుపున దంత పరీక్షలు నిర్వహించి,దంత సంరక్షణ అవగాహన కల్పిస్తున్నామని,ఇందుకు సహకరించిన ఐ డి ఎ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమా, అనిల్, సాయి, వీరయ్య మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

## చిన్నారుల్లో ఆధ్యాత్మికతను పెంపొందించుటకు ప్రతిభా పరీక్ష పోటీలు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి, 22 మే:**చిన్నారులలో ఆధ్యాత్మికతను పెంపొందించుటకు ఆధ్యాత్మిక ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించినట్లు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు తెలిపారు. బుధవారం హనుమ జయంతి సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విద్యార్థులకు ఆధ్యాత్మిక ప్రతిభా పరీక్షా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసి మాట్లాడారు. బావి భారత పౌరులైన మన చిన్నారులకు సనాతన ధర్మం గురించి అవగాహన కలిగించి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడం కొరకు హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని మొట్టమొదటిసారిగా అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో చిన్నారులను ప్రోత్సహించుట కు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో రామాయణ, భారత భాగవత, భగవద్గీత మొదలగు అంశాలకు సంబంధించిన ప్రశ్నలను రూపొందించి సీనియర్ విభాగం 7, 8, 9 ,10 తరగతుల తో పాటు జూనియర్స్ విభాగములో 3,4,5 ,6 తరగతులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్స్ విభాగంలో ఎల్గూరి కోవెల , గన్నవరపు అంజనా, సాయి సంతోషి, సోమ శివ సాయి లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందినట్లు తెలిపారు. జూనియర్స్ విభాగంలో రాచూరి నాగ సత్య లక్ష్మీ సాయి,గన్నవరపు సాకేత్, గేల్లా మోక్షిత్ లుప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి ఎల్గురి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టేముక్కల శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల సంపత్, వేమిశెట్టి మధు ఆధ్యాత్మిక పోటీల శిక్షణ నిర్వాహకులు నాగవెల్లి ప్రభాకర్, రాచూరి పూర్ణచందర్, పోల వీరభద్రరావు, పర్వతం వెంకటేశ్వర్లు, బిక్కుమల్ల కృష్ణ, గుడుగుంట్ల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు రైతుల ఆందోళన



**మహాముత్తారం మే22 నవభూమి:** మహాముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న దాన్యమంతా తడిసి ముద్దయింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన తర్వాత ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నేలపాలవుతుందని రైతన్న ఆందోళన చెందుతున్నాడు. వెంటనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పంపిణీ వేగవంతం చేయాలని ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బ్యాంకర్లు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలి





**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**బ్యాంకర్లు వారికి ఇచ్చిన లక్షణాలను సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిసిసి డీఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ చైర్మన్గా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చింతల బాపూజీ కన్వీనర్ గా వ్యవహరించారు ఈ సందర్భంగా 4వ త్రైమాసికంలో సాధించిన లక్ష్యాలను వివరించారు.వ్యవసాయ రుణాలలో గడిచిన 2024-25 సంవత్సరంలో బ్యాంక్ రూ,,2242.48 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే రూ,,4305.51 కోట్లు లక్ష్యం చేదించినామని శాతం పరంగా 146.32 వృద్ధి సాధించామని అలాగే మొత్తం వ్యవసాయ రుణాలలో గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 లో బ్యాంక్ వార్షిక బడ్జెట్ రూ,,5625.92 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే రూ,, 6693.16 కోట్లు లక్ష్యాన్ని చేదించామని. శాతం పరంగా 118.97 వృద్ధి సాధించామని. దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలో గడచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు వార్షిక బడ్జెట్ రూ,, 2683.44 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే రూ,, 2387.65 కోట్లు లక్ష్యాన్ని సాధించామని శాతము పరంగా 88.97 వృద్ధి సాధించామని అన్నారు. అలాగే ప్రాధాన్యత రంగాలలో గడిచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు రూ,,7570.66 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే రూ,,7955.47 కోట్లు లక్ష్యాన్ని సాధించామని శాతం పరంగా 105.08 వృద్ధి సాధించామని, గడిచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వార్షిక ప్రణాళిక బడ్జెట్ రూ,,8994.16 కోట్లు బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంటే రూ,,10425.41 కోట్లు లక్ష్యాన్ని సాధించామని శాతం పరంగా 115.91 వృద్ధి సాధించామని అన్నారు. పి.ఎం రుణా లలోబ్యాంక్ వారికి 21,354 అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 19,389 అప్లికేషనులకు రుణాలు మంజూరు చేశామని తెలిపారు. అనంతరం 2025-26 వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ బిఐఏజిఎం గోమతి, నాబార్డ్ డి డి ఎం రవీంద్ర నాయక్, ఎస్‌బిఐఏ జి ఎం అనిల్ కుమార్ అన్ని బ్యాంక్ ల అధికారులు జిల్లా అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను

# కట్టుదిట్టంగా నిర్వహించాలి


**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 22 :**ఈనెల25వతేదీన జరగనున్న గ్రామపాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశాన్నినిర్వహించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల25వతేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు.జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్లకింద అవకాశం కల్పించి, వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, జిల్లానుంచి(110) దరఖాస్తులు వచ్చాయని, అందులో (97)మంది ఈపరీక్షకు హాజరు కానున్నారని వెల్లడించారు.పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు.పరీక్ష కేంద్రంలో ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీచేశాకే పరీక్షకేంద్రంలోకిఅనుమతించా లన్నారు.అదేవిధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు.ఈసమీక్ష సమావేశంలో ప్రత్యేకఉపకలెక్టర్ సుహాసిని, చీఫ్ సూపరింటెండెంట్ నర్సయ్య, అబ్జర్వర్ సిట్టింగ్ స్క్వాడ్ విక్రమ్ కుమార్, ఇన్విజి లేటర్లు, పరిశీలన బృందాల సభ్యులు, తహసీల్దార్లు,ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట జంక్షన్ను డివిజన్గా ప్రకటించాలి.

**ఫాతీమ ఆర్వోబి కాజీపేట బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**




**జనగామ నవభూమి ప్రతినిధి మే 22 :**ఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే కాజీపేట జంక్షన్‌ను రైల్వే డివిజన్గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి కేంద్రసహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ నేడువరంగల్ ప్రజలకు ఒక శుభ దినమని అన్నారు.కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టి పడేలా వరంగల్ రైల్వే స్టేషన్ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్లో ప్రధానంగా ఎస్క లేటర్లు, విశాలమైన పాదచారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతరవసతులుకల్పించడంజరిగిందన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం 40శాతంమాత్రమే పనులు పూర్తయ్యాయని అన్నారు.త్వరితగతిన పనులు పూర్తచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు రావలన్నారు. కాజీపేటను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్గా అభివృద్ధి చేయాలని కోరారు. ఫాతీమ ఆర్వోబి, కాజీపేట బస్టాండ్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, ఇతరఅధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లింగాల ఘనపూర్ ఎంపిడిఓ కార్యాలయాన్ని సమీక్షించిన అధనపు కలెక్టర్


**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 22 :** లింగాలఘనపూర్ ఎంపీడీఓకార్యాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) పింకేష్ కుమార్ గురువారం సందర్శించి ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువవికాసం పథకం,ఉపాధి హామీ పనులపైన సమీక్షించారు ఈసంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మఇల్లు రాజీవ్ యువ వికాసం పథకంకి సంబందించిన వెరిఫికేషన్, ఆన్లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి కావాలని అన్నారు.ఉపాధిహామీపనులకుసంబందించికూలీల కనీస వేతనం ఎక్కువ పడేటట్టుగా అవగాహన కల్పించాలని,ఎక్కువ మంది లేబర్కి పని కల్పించాలన్నారు రానున్న వర్షాకాల నేపథ్యంలో ఎక్కడెక్కడ మొక్కలు నాటుతున్నారని,ఇందుకు సంబందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.

## పిఈటిలకు రెండో రోజు శిక్షణా తరగతులు

**టేకులపల్లి మే 22 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో గురువారం ఇంపాక్ట్ సంస్థ ప్రతినిధి వెంకటేశ్వర బాబు మోటివేషనల్ క్లాస్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు పాఠశాలలో ఏ విధంగా ఉండాలి, ప్రస్తుతం ఎలా ఉన్నారు, వారిని ఏ విధంగా తీర్చి దిద్దాలి అనే విషయాలను చక్కగా ఈ మోటివేషనల్ క్లాసులో తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో కోర్సు ఇంచార్జి మెరుగు శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ లు నరేశ్ కుమార్, శ్రీనివాస్, కవిత, రామనాథం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సంధ్య పాల్గొన్నారు.



## సూర్యాపేట అలంకార్ సెంటర్లో ఆంజనేయస్వామికి ఆకు పూజలు, అభిషేకాలు

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రముఖ పారిశ్రామికవేత్త మీల మహదేవ్**



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి, 22 మే :**జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్లో శ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి జయంతి వేడుకలను గురువారం ఘనంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సేవా సమితి సభ్యులు స్వామికి ఆకు పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త మీల మహదేవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యానికి విజయానికి ప్రతిరూపం ఆంజనేయస్వామి అని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరాధ్యమైన దైవం శ్రీరాముడైతే శ్రీరాముడికి ఆరాధ్యుడు ఆంజనేయుడు అన్నారు. ఆంజనేయస్వామి జయంతి వేడుకలను వాడవాడల నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సేవా సమితి సభ్యులు తోట శ్యాంప్రసాద్, కాసం జగన్, మహంకాళి రమేష్, మొర్రిశెట్టి శ్రీధర్, పీర్లపాటి విజయ్, పోతుగంటి మనోహర్, గుడిపాటి సురేష్, తోట శ్రీను, ఏకాంబరం, బుర్ల మధు, కోల నరేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 22 :**భక్తాంజనేయ స్వామి దేవాలయంలో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు భూదాన్ పోచంపల్లి గురువారం మండల, పట్టణ వ్యాప్తంగా హనుమాన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో భక్తాంజనేయ స్వామి భజన మండలి 28వ వార్షికోత్సవ సందర్భంగా స్వామి వారి మేలు కొలుపు, ధ్వజారోహణం, భక్తాంజనేయ స్వామి యజ్ఞం విఘ్నేశ్వర స్వామి పూజ, నవగ్రహ పూజ, నాగదేవత పూజ తో పాటు భక్తాంజనేయ స్వామి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి సహస్రనామ పూజా కార్యక్రమాలతోపాటు భక్తులందరికీ మహా అన్నం దానం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళ స్వామి వారి ఊరేగింపుని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో విశ్వహిందూ పరిషత్ మండలఅధ్యక్షులు కటికతుకారం, గో సేవ ప్రముఖ బల్ల దుర్వాసులు, ఆధ్యాత్మిక భక్త సమాజం నాయకులు నోముల అశోక్, భక్తాంజనేయ స్వామి భజన మండల అధ్యక్షులు రవ్వ లక్ష్మయ్య , భక్త సమాజం సభ్యులుజట్ల కృష్ణస్వామి, వంగ సత్యనారాయణ, పూల దశరథ ,సామల కైలాసం, భోగరాజు, గుండు శరత్ ,అంబటి యాదగిరి, వనం నరసింహ ,విథం సుదర్శన్, వీడం రామనాథం, లోక శ్రీరాములు, నారాయణ, సత్తయ్య,ఉప్పలయ్య, స్వామి, కృష్ణమూర్తి,, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ఆలయాల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పూజలు



**మిర్యాలగూడ నవభూమి మే 22:-** హనుమాన్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు దేవాలయాలలో కుటుంబ సమేతంగా వెళ్ళి అభయాంజనేయుడికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సమేతంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకల పీడనలు తొలగించే హనుమంతుడి ఆశీస్సులతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావుది బూటకపు ఎన్కౌంటర్

◆ తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**భూపాలపల్లి/కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం రోజున తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నంబాల కేశవరావు ది భూటకపు ఎన్కౌంటర్ అని,ఎక్కడ నుండో పట్టుకవచ్చి కాల్చి చంపారని,ఇంతకు ముందు కూడా ఇలాంటి భూటకపు ఎన్కౌంటర్ లు జరిగాయని,దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.హై కోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని,ఈ ఎన్కౌంటర్ నిజానిజాలు తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నాడు.రాజకీయాలతో వ్యవహరించినప్పుడు రాజకీయమైన విమర్శలే ఉండాలే తప్ప రాజకీయ మైనా కక్షలు పెట్టుకుని ఇలా తలలకు వేలం వేసి ప్రాణాలు తీయడం సరికాదని అన్నారు.ఛత్తీస్గఢ్ లో జరుగుతున్న దాడులను ఆపి మావోయిస్టుల తో శాంతి చర్చలు జరపాలని,మావోయిష్టులు కూడా చర్చలకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణం తీసుక రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నాడు.ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి నాయకులు శంకర్ రావు, సర్దార్,రత్నాకర్ రావు,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి జయ పాల్ సింగ్,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.



## లింగాల ఘనపూర్ మండలాల్లోని పలు ప్రభుత్వపాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేశ్‌కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 22** లింగాల గణపురం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న,డిఆర్డీవో వసంత,ఎంపిడిఓ విష్ణు మూర్తి ఏంఈఓ జిల్లా ఏఏపిసి ఇంచార్జి రమేష్ లతో కలసీ గురువారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్‌కుమార్ సందర్శించి స్కూలు యూనిఫామ్స్ కుట్టిన స్థితినీ పరిశీలించినారు పటేల్ గూడెం లోనిప్రాథమిక పాఠశాలను సందర్శించి పురాతన భవనాన్ని కూల్చివేయుటకు ఆదేశించినారు. నవాబుపేటలో మహిళా సమాఖ్య ద్వారా పాఠశాల విద్యార్థుల ఏకరూపదుస్తులు కుట్టేకేంద్రాన్ని పరిశీలించి నారు. అచ్చట 400 జతలకు గాను 350 జతలు పూర్తిచేసి మరో 50 జతల కుట్టడం పెండింగ్లో ఉన్నట్లుగమనించినారునలుగురు టైలర్స్ చే కుట్టబడుతున్న ఈకేంద్రంలో మిగతా పెండింగ్ 50 జీతాలను త్వరగా పూర్తిచేయాలని కోరినారు మొత్తం మండలంలో సుమారు 2212 జతలకు గాను 1812 జతలు పూర్తి అయినట్లు మరో 401జతలు ఇంకా కుట్టవలసి ఉన్నట్లు గమనించినారు ఈనెల 26లోగా ఈ401 జతలను పూర్తి చేయవలసిందిగా కోరినారు.

# వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి


◆ జిల్లాలో పంట సాగుకు సరిపడా బ్రాండ్ విత్తనాలు ◆ నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని కల్తీ అమ్మితే కఠిన చర్యలు ◆ రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మే 22 :**రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని కల్తీ అమ్మితే కఠిన చర్యలు తప్పవని మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్లతో కలిసి కలెక్టర్ వానాకాలం పంటపై విత్తనాలు ఎరువులు పురుగు మందుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తారని వానాకాలం పంట కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు.జిల్లాలోని పోలీసు,వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.వారందరూ కలసీ సమన్వయంతో పని చేయాలని, విస్తృత తనిఖీలు నిర్వహించాలని నకిలీ కల్తీ విత్తనాల సరఫరా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామస్థాయిలోని రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈక్రమంలో క్షేత్రస్థాయిలో ఎంఏఓలు, ఏఈఓలు ఆకస్మికతనిఖీలుచేపట్టాలన్నారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా చూడాలన్నారు.జిల్లాలో ఎటువంటి కల్తీవిత్తనాలవిక్రయాలకు ఆస్కారంలేకుండా తగిన జాగ్రత్త చర్యలను పాటించాలని సూచించారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వహించాలని,ఎట్టిపరిస్థితుల్లో నకిలీ విత్తనాల విక్రయాలు చేయరాదని తెలిపారు. ప్రతి రోజు స్టాక్ బోర్డును తప్పని సరిగా ప్రదర్శించాలని, ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్లలో రైతులకొనుగోళ్లపూర్తివివరాలు క్షుణ్ణంగా, విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనాలని, ఎటువంటి అలసత్వం తగదని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు దుకాణాదారులు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలన్నారు.కాల పరిమితి అయిపోయిన పురుగుమందుల అమ్మకాలు చేసినా పీసీలు లైసెన్స్‌పొందుపరచకుండా స్టాక్ అమ్మినా రైతులకు రసీదులు ఇవ్వక పోయినా దుకాణాదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సరిగా లేకుండా అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా దుకాణాదారుల యజమానులకు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సప్లై యాక్ట్ - 1951, క్రిమిసంహారక చట్టం1968ప్రకారం.10,000 పదివేలరూపాయలనుంచి 50,000యాభై వేలవరకు జరిమానాతో పాటు, ఒక నెల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం డీసీపీ మాట్లాడుతూ, విత్తనాలు, ఎరువులు పురుగు మందుల విక్రయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, దుకాణ దారులు నాసిరకంవిత్తనాలు అమ్మినా కాల పరిమితి లేనివిత్తనాలు అమ్మినా, లైసెన్స్ లేకుండా రెన్యూవల్ చేయకుండా వ్యాపారం చేసినా విత్తనాల కంపెనీలకు సంబంధించిన లేబుల్స్ సరిగా లేకపోయినా, ధరల పట్టిక రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా బిల్లుల్లో లాట్ నెంబర్లురాయకపోయినానెలవారీనివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించక పోయినా దుకాణాదారుల యజమానులపై విత్తనాల చట్టం 1966, సీడ్ రూల్స్1968, సీడ్ కంట్రోల్ ఆర్డర్1983,ఈసీ చట్టం 1955 కింద కేసులు నమోదు చేసి, ఒక నెల నుంచి ఏడేళ్లవరకు జైలుశిక్ష విధించడం జరుగు తుందని హెచ్చరించారు.అంతకుముందు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై డీలర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహనకల్పించారు.అనంతరంపలువురు డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ సర్వీసుల ఇన్పుట్ డీలర్లకు జ్ఞాపికలతో పాటు ప్రశంసాపత్రాలను అంద జేశారు.ఈకార్యక్రమంలో డీఏఓ రామారావు నాయక్, ఘనపూర్ (స్టేషన్), వర్ధన్నపేట ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, డీపీడీ విజయ శ్రీ, ఏడిఏలు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఎస్ఐలు, సీఐలు, విత్తనాల అసోసియేషన్ ప్రెసిడెంట్ పజ్జూరి గోపయ్య, విత్తన, ఎరువుల డీలర్లు, పురుగు మందుల దుకాణాదారుల యజమానులు,సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి







**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి :**పర్యావర పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు. గురువారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నెంబర్ నే0.2 లో ఉపాధ్యాయి నీ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారణ కొరకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛమైన గాలి, తినే ఆహారం మానవునికి అతి ముఖ్యమైనవని వాటిని అందించే పర్యావరణానికి మనమందరం వివిధ రకాల వ్యర్థాలతో కాలుష్య పరుస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి నుండి చేతి సంచి తో బయలుదేరడం, ప్లాస్టిక్ కవర్లను తిరస్కరించడం, మొక్కలను నాటడంతో పాటు వాటి స 0రక్షించడం, నీటిని పొదుపుగా ఉపయోగించడం వంటివి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కలిగించుటకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై డోర్ స్టిక్కర్స్ ను ఆవిష్కరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సింగిల్ ప్లాస్టిక్ లేకుండా ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు పై గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ సభ్యులు తల్లాడ రామచంద్రయ్య, డాక్టర్ లు శిరీష, అలేఖ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## జీ తెలుగు అప్సర అవార్డ్స్,


# 20 సంవత్సరాల వేడుక

◆ ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు!




**వరంగల్, 22 మే (నవభూమి):** ప్రారంభించిన రోజునుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ తిరుగులేని ఛానల్గా ఎదిగింది జీ తెలుగు. మే 18, 2025కి విజయవంతంగా ఇరవై సంవత్సరాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతిష్ఠాత్మక జీ తెలుగు అప్సర అవార్డులను ప్రదానం చేసింది. వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ శనివారం, మే 24, 2025 సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది!అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. మంచు లక్ష్మీ తన డాన్స్తో అలరించగా, కోర్ట్ సినిమా ఫేమ్ శ్రీదేవి తన తల్లి గురించి పంచుకున్న విషయాలు అందరినీ కంటతడి పెట్టించాయి. రవి, సుధీర్ కలిసి డైరెక్టర్ సుకుమార్‌ను పలు సరదా ప్రశ్నలతో ఆటపట్టించారు. వ్యాపారంలో విజయవంతంగా రాణిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ ప్రతిష్టాత్మక మహిళా మార్గదర్శి అవార్డు అందుకున్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తన తండ్రి %ూ×% చిత్రాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సమంత 15 ఏళ్ల సినీ ప్రయాణాన్ని అద్భుతమైన ప్రదర్శన, కేక్ కట్టింగ్‌తో ఈ వేదికపై ఘనంగా జరుపుకున్నారు. 114 ఏళ్ల పద్మశ్రీ తిమ్మక్క ఎనభై సంవత్సరాల్లో 8000 చెట్లు నాటినందుకుగానూ ఈ వేదికపై సన్మానించారు. జీ తెలుగు తారలు చేసి నవదుర్గ ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది.మోనికా రెబా, హెబా పటేల్, శ్రీదేవి, రోషన్ నృత్య ప్రదర్శనలు అలరించాయి.ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు.హృదయాలను హత్తుకునే క్షణాలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. డాన్స్ ప్రదర్శనలు, అవార్డ్స్ అందుకున్న అనంతరం పలువురు ప్రముఖుల భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## జిల్లా పోలీస్ కార్యాలయం నందు భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమం





**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి :**కులవిక్షత పోగొట్టడానికి, నిమ్న కులాలకు రిజర్వేషన్ కల్పించడానికి కృషి చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ గారు, దళిత వైతాళికుడుగా, సంఘ సంస్కర్త గా ఆది ఆంధ్ర సభ స్థకులుగా ప్రసిద్ధి చెందారు అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. భాగ్యరెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు భాగ్యరెడ్డి వర్మ గారి చిత్ర పటానికి పూల మాల వేసి అదనపు ఎస్పి నాగేశ్వరరావు, %ూ=% అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి , సిబ్బంది తో కలిసి ఘనంగా నివాళి ఘటించారు.ఈ కార్యక్రమం నందు మంజు భార్గవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు,నరసింహా, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్‌లు, సిబ్బంది ఉన్నారు.

## ఆకలి తీర్చాలనే ఆలోచన చాలా గొప్పది

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్

**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:**అన్ని దానాల్లో కన్నా అన్నదానమే గొప్పదని,ఆకలి తీర్చాలనే ఆలోచన చేయడం అభినంద నీయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మంథని నియోజక వర్గం లోని మహదేవపూర్ మండలం కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిభిరాన్ని ఆయన గురువారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ నిర్వాహకులు సరస్వతీ పుష్కరాల సందర్భంగా భక్తుల ఆకలి తీర్చాలని ఆలోచన చేసి ఇంత గొప్పగా అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఏదో అన్నదానం చేశామనే రీతిలో కాకుండా ప్రతి ఒక్కరు సంతృప్తి పడేలా బోజనాలు పెట్టడం గొప్ప విషయమన్నారు.అన్నదానం చేయడంలో వైశ్యులు పోటీ పడుతుంటారని,గత గోదావరి, ప్రాణహిత పుష్కరాల సమయంలో కూడా అన్నదానం చేశారన్నారు.సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమానికి వర్షాలతో ఎలాంటి ఆటంకాలు కలుగ కుండా రేకుల షెడ్డు ఏర్పాటు చేసిన ఆలోచన గొప్పదని ఆయన నిర్వాహకులను కొనియాడారు.



## భోగ్ భండార్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి, మే 22:-** మిర్యాలగూడ మండలం టీక్యాతండా గ్రామంలో శ్రీహనుమాన్ జయంతి సందర్భంగా గురువారం గ్రామంలో భోగ్, భండార్ (చూరమో) కార్యక్రమంలో ముఖ్య అతిధీగా డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీక్యాతండా హనుమాన్ కమిటీ, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# నంబాల కేశవరావుది బూటకపు ఎన్‌కౌంటరే

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



**టేకులపల్లి మే 22 నవభూమి ప్రతినిధి :** సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేసి ఎన్కౌంటర్ కథ అల్లుతున్నారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. గురువారం టేకులపల్లి మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో భూక్య నర్సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బూటకపు హత్యలు చేసి చంపిన 28 మందిలో ఆదివాసీలు, మావోయిస్టు పార్టీ సభ్యులు నాయకులు ఉన్నారని అన్నారు.నంబాల కేశవరావు 55 రోజులుగా కాల్పుల విరమణ, శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ, అనేక పార్టీలు, సంస్థలు, ప్రజలు గొంతు ఎత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ, ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి, శాంతికి తీవ్రమైన విఘాతమన్నారు. మావోయిస్టు పార్టీ నుండి ఆరు లేఖలు, ఒక ఇంటర్వ్యూ ద్వారా శాంతి చర్చలకు వస్తామని, 2004 నాటి శాంతి చర్చలు కావంటూ నిజాయితీగా శాంతికి కట్టుబడ్డామని, ఆయుధ విసర్జన శాంతి చర్చల ఎజెండాలో చర్చిద్దామని, ప్రభుత్వాలకు పదేపదే ప్రకటించి, జనజీవన స్రవంతిలో కలిసే విషయం సైతం తమ కేంద్ర కమిటీ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని, దానికి అనుకూలంగా రెండు మూడు నెలలు అయిన కాల్పుల విరమణ ప్రకటించమని కేంద్ర ప్రభుత్వానికి నిజాయితీగా విజ్ఞప్తి చేశారనీ, వారి శాంతి చర్చల ప్రతిపాదనలోని నిజాయితీ సమాజం గమనించిందనీ కానీ పాలక ప్రభుత్వానికి అర్థమైనప్పటికీ వరుసగా నిర్మూలన దాడులు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమైనదనీ, ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదనీ వారు అన్నారు. ప్రజలు, ఆదివాసీలు,ప్రజాస్వామికవాదులు, మేధావులు, అన్ని పార్టీల శ్రేణులు ఆలోచించి ఉద్యమాలకు పూనుకోవాలని న్యూడెమోక్రసీ పిలుపునిస్తుందనీ వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, శంకర్, భూక్య నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# కేశవరావుది బూటకపు ఎన్‌కౌంటర్: న్యూడెమాక్రసీ




**గుండాల మే 22 నవభూమి:** సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేశారని గుండాల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ బుటకపు హత్యలు చేసి చంపిన 27 మందిలో ఆదివాసీ ప్రజలు మావోయిస్టు పార్టీ సభ్యులు నాయకులు ఉన్నారు. 55 రోజులుగా కాల్పుల విరమణ శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ, అనేక పార్టీలు, సంస్థలు, ప్రజలు గొంతు ఎత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి, శాంతికి తీవ్రమైన విఘాతం అని వారు అన్నారు. శాంతి చర్చలు కావాలి అంటుంటే చంపడమే మార్గం అంటున్నారు. ప్రజలు ఆదివాసీలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అన్ని పార్టీల శ్రేణులు ఆలోచించి ప్రజాఉద్యమాలకు పూనుకోవాలని సిపిఐ( ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పిలుపునిస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి అరెం నరేష్, పార్టీ నాయకులు పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, పెండేకట్లపెంటన్న,గుండాల ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, భానుత్ లాలు, మరియు స్థానిక నాయకులు గోపాల్, పాయం రమేష్,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు గుండాల మాజీ ఎంపీపీ ఈసం కృష్ణ, జిల్లా నాయకులు అరెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వడమాల అలంకరణలో ఆంజనేయస్వామి





**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి, 22 మే :** జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ ఆంజనేయస్వామి ని భారీ వడమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఆకు పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు అనంతుల గణేష్, అనంతుల రామలింగయ్య, అనంతుల సందీప్, అనంతుల సూర్యనారా యణ,అనంతుల దుర్గాప్రసాద్,అనంతుల శ్రీనివాస్, అనంతుల శ్రీను, అభివృద్ధి కమిటీ సభ్యులు వాసుదేవరావు, ప్రభాకర్ ల్, తోట శ్యాంసుందర్, గుండా శంకర్, రాజయ్య, దుర్గాప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండ్లు డబ్బాలు తొలగింపును నిరసిస్తూ రోడ్డుపై పండ్లు పడేసి రాస్తారోకో చేసిన చిరువ్యాపారులు







**మిర్యాలగూడ నవభూమి మే 22:-** మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన సాగర్ రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లు, డబ్బా కోట్లను పోలీసులు తొలగించడాన్ని నిరసిస్తూ చిరు వ్యాపారులు గురువారం స్థానిక సాగర్ రోడ్డుపై పండ్లు, ఇతర సామాగ్రి పారబోసి రాస్తారోకో చేశారు. రాస్తా రోకోతో ఇరువైపుల కిలో మీటర్ వరకు వాహనాలు నిలిచి పోయాయి, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు మొతిరాం, సోమనర్సయ్య, పివిన్డి ప్రసాద్, ఎస్ఐలు రాంబాబు, వెంకటేశ్వర్లు, ఎఎస్ఐలు చంద్రయ్య, మట్టయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరువ్యాపారులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేస్తూ జీవిస్తున్నామని ఆకస్మాత్తుగా తమ బండ్లు, డబ్బాలు తొలగించి రోడ్డు పాలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ రావాలని నినాదాలు చేశారు. మాజీ కౌన్సిలర్లు ఎండీ. జాని క్రికెటర్, ఎ.గిరిధర్, ఎస్కే జావేద్ లు ఆందోళనకారుల వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో మాట్లాడి పరిష్కరిస్తామనడంతో ఆందోళన విరమించారు.

## అకాల వర్షాలతో ధాన్యం రైతులు ఆగమాగం

### కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దైన ధాన్యం, ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో బుధవారం,గురువారం రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆర బోసిన ధాన్యం తడిసి పోయింది.కళ్ళాలలో ఆరబోసిన మిర్చి తడిసి,మిర్చి రైతులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని అటు ధాన్యం రైతులు ఇటు మిర్చి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలలు గడిచినా కాంటాలు పెట్టడం లేదని,రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరి ధాన్యం నేల పాలు అయిందని రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి కుప్పల పై కనీసం కవర్ వేసుకునే అవకాశం లేకుండా,ఈదురు గాలులు వ్యాపించడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్తున్నప్పటికి,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు కుప్పలుగా ఉన్నాయని,తొందర గా కాంటాలు పెట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని రైతులు కోరుతున్నారు.కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ధాన్యం ఆరిన కూడా కాంటాలు పెట్టడం లేదని,చుట్టాలకు, స్నేహితులకు కాంటాలు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అందరి రైతుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.





# గడువులోగా యూనిఫామ్స్ అందేనా..?



**మక్తల్-నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వి ద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు బడులు పునః ప్రారంభించే నాటికి అందుతాయా లేదా అనే సందేహాలు నారాయణపేట జిల్లాలో మొదలయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖను పటిష్ట పరుస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌ లిక వసతులను కల్పించ డంతోపాటు, ప్రతి విద్యార్థికి ఉచిత యూ నిఫాం, పాఠ్య, నోట్ పుస్తకాలను సరైన సమయం లో అం దించింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క రాష్ట్రంలో విద్యావ్యవస్థ రూపురేఖలు మారుస్తామని గొప్పలు చెప్పుకుంటూ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటు మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేకమైన నిధులను కేటాయించినమం టూ గొ ప్పలు చెప్పుకుంటుందే తప్పా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసిన దాఖలు లేవని తేలిపోయింది. నారాయణపేట జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బడి పునఃప్రారంభించే నాటికి యూ నిఫాంలు అందించాలని అధికారులు విద్యార్థుల కొలతలు తీసుకొని జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు స్టిచ్చింగ్ చేసే బాధ్యతలను అప్పగించారు.నారాయణపేట జిల్లాలో 470 పాఠశాలల్లో 55,275 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 25,469మంది బాలురు, 29, 806మంది బాలికలకు మొత్తం 55,270 యూనిఫాంలు సిద్ధం చేయాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి రెండు జతల ఏకరూప దుస్తులను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వం నుంచి 2,35, 700 మీటర్ల బట్ట ఇదివరకే జిల్లా కేంద్రానికి రావడంతో అధికారులు స్వయం సహాయక సంఘాలకు స్టి చ్చింగ్ చేసేందుకు ఆయా మండలాలకు సరఫరా చేశా రు.జిల్లా లో 822 స్వయం సహాయక సంఘాల్లోని 85, 210 మంది సభ్యులు ఉండగా జిల్లాలోని అన్ని మండల కేంద్రా ల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు కావాల్సిన ఏకరూప దుస్తుల తయారీని అప్పజెప్పారు. గతేడాది స్వ యం సహాయక సంఘాలకు పాఠశాల ఏకరూప దుస్తులు తయారీ అప్పగించడం వల్ల మొదటి జత దుస్తులను పాఠశాల తెరిచిన రెండు నెలలకు అప్పజెప్పి, రెండో జత బట్టలను మాత్రం అరకొరగా విద్యాసంవత్సరం ముగిసేంతవరకు ఇవ్వకపోవడంతో చాలామంది విద్యార్థులకు పాఠశాల ఏకరూప దుస్తులు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలో తలెత్తాయి. ప్రస్తుతం ఈ నూతన విద్యా సంవత్సరం లో పాఠశాల ప్రారంభం నాటికి ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందుతాయా లేదా వేచి చూడాల్సిందే.స్టిచ్చింగ్ షురూ చేసిన స్వయం సహాయక సంఘాలు 2025-26 నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలని లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలు జిల్లాలోని ప్రతి మండలంలోని పాఠశాలల్లో దుస్తులను స్టిచ్చింగ్ చేసే పనిని ప్రారంభించారు. యునిఫాంలు సమయానికి అందిస్తారా లేదా అనే అం శాన్ని ఆయా మండలాలకు చెందిన ఎంపీడీవో, ఎంఈవో, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూనిఫాం స్టిచ్చింగ్ ఎంత వరకు వచ్చిందనే వివరాలను రోజువారీగా సమీక్షించి సభ్యులకు పని వేగవంతం చేయాలని సూచిస్తున్నారు. ఒక యూనిఫాం కుట్టేందుకు ప్రభుత్వం కూలి రూ.75 చెల్లిస్తుందని అధికారులు చెబుతున్నారు.ఒకటి నుంచి 5వ తరగతి బాలురకు నికర్, షర్టు, ఒకటి నుంచి మూడో తరగతి చదివే బాలికలకు సర్ట్, 4, 5 తరగతులు చదివే బాలికలకు షర్టు, లహంగా, ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థినులకు పంజాబీ డ్రెస్‌లను ఇవ్వనున్నారు. గతేడాది మాదిరిగానే విద్యార్థులకు ఏకరూప దు స్తుల పంపిణీ ఆలస్యం అవుతుందా, లేక పాఠశాల తెలిసే నాటికి దుస్తులు సిద్ధంగా ఉంటాయా వేచి చూడాల్సిందే. అయితే జిల్లాలోని విద్యార్థులకు ఇప్పటికే 42శాతం దు స్తుల స్టిచింగ్ పూర్తయినట్లు సేక్టోరియల్ అధికారి చెప్పారు.

# కాళేశ్వరంలో పెరిగిన పుష్కరాల భక్తుల రద్దీ

◆ వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న భక్తులు, ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు ◆ ఎనిమిదవ రోజు పవిత్ర స్నానాలు చేసిన పుష్కర భక్తులు





**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు ఏడవ రోజు గురువారం రోజున భక్తులు అధిక సంఖ్యలో పుష్కర స్నానం చేసి,స్వామి వారిని దర్శించు కున్నారు.సరస్వతి పుష్కరాలకు ఎనిమిదవ రోజు గురువారం రోజున ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు.దేశం లోని వివిధ రాష్ట్రాల కు చెందిన భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరు కున్నారు.ట్రాఫిక్ జామ్ కాకుండా ఎలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ల ఆదేశాల మేరకు అధికారులు ట్రాఫిక్ జామ్ కాకుండా పగడ్బంధిగా ఏర్పాట్లు చేశారు.దీంతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం జరుగకుండా సాఫీగా వెల్లే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాణహిత,గోదావరి నదుల అంతర్వాహినిగా ఏర్పడ్డ సరస్వతి నది తీరాన భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.పవిత్ర స్నానాలు అనంతరం నది తీరాన ఇసుకతో శివ లింగాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని దర్శించుకుని,ఆది ముక్తేశ్వర స్వామి,శుభానందదేవి అమ్మవారిని,శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని,సరస్వతి మాత ను దర్శించుకున్నారు.ఆధ్యాత్మికతతో ఉట్టి పడుతున్న సరస్వతి పుష్కర ఘాట్ భక్తులతో కిక్కిరిసి పోయింది.భక్తుల రద్దీ ఎక్కువగా కొన సాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,పలు శాఖల అధికారులు భక్తులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా,ఇబ్బందులు లేకుండా పగడ్బంధీ ఏర్పాట్లు చేస్తున్నారు.రాబోయే చివరి రోజుల్లో ఇంకా అధిక సంఖ్యలో భక్తులు సరస్వతి పుష్కరాలకు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనాలు వేస్తూ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.త్రివేణి సంగమంలో భక్తులు నది లోపలికి వెళ్లకుండా ఉండేందుకు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు.గజ ఈత గాండ్లు,ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పగడ్బంది చర్యలు చేపట్టారు.ఎనిమిదవ రోజు గురువారం రోజున తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,ఛత్తీస్ ఘడ్,మధ్యప్రదేశ్,ఒడిషా, కర్నాటక,తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుని పుష్కర పుణ్య స్నానాలు ఆచరించారు.కాళేశ్వరంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పుష్కర ఘాట్ కు వెళ్ళే రహదారి బురుదమయంగా మారడంతో వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు పడ్డారు.అయినప్పటికీ అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వాహనాలు దిగబడి అంతరాయం ఏర్పడింది.భారీ వర్షాలకు పుష్కర భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు.అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నప్పటికి ఈదురు గాలులతో,భారీ వర్షాలకు భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు.

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న మండల ప్రజలు





**మహాముత్తారం మే 22 నవ భూమి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల దుర్గయ్య, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ ముక్కెర రాజమల్లు, మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. భారతదేశ దక్షిణ కాశీగా పేరుపొందిన కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు మండలం నుండి అనేకమంది ప్రజలు బయలుదేరి వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి సకినాల రాజు, నజీర్ ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం లచ్చయ్య, కమ్మరి రాజయ్య, లింగమల్ల స్వామి, యువజన నాయకులు గంధం రాజు, మారపాక రాజేంద్రప్రసాద్, నీలాల రాజు, శ్రీపతి శ్రీనివాస్, మంథెన శివకుమార్, కొండ శేఖర్, పుట్టల దేవేందర్, తాటి పోశయ్య, మరియు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


## విప్లవ వీరుడు జోగ నర్సయ్య ఆశయాల సాధనకు పోరాడుదాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్

**గుండాల మే 22 నవభూమి:** ఆదివాసీ విప్లవ వీరుడు అమరజీవి కామ్రేడ్ జోగ నర్సయ్య ఆశయాల సాధనకు పోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం నాడు తూరుబాక గ్రామంలో తోలెం గోపి అధ్యక్షతన నాలుగవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విప్లవ భావాలు పుణికిపుచ్చుకున్న ఆదివాసీ ఆణిముత్యం జోగ నర్సయ్య అని కొనియాడారు. గుండాల మండలం సిపిఎం పార్టీ విస్తరణకు విరామం లేకుండా పని చేశారన్నారు. సిపిఎం మండల కార్యదర్శిగా, ఇల్లందు, పినపాక డివిజన్ కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారని, అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. గుండాల మండలంలో ప్రజల అభిమానాన్ని పొందిన ఆదర్శ నాయకుడన్నారు. జోగ నర్సయ్య స్ఫూర్తితో రాబోయే కాలంలో గుండాల మండలంలో ఉద్యమాలు నిర్వహిస్తామని, సిపిఎం పార్టీ విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తోలెం గోపి, దుగ్గి రామ్మూర్తి, కల్తీ సమ్మయ్య, జగదీష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేక ప్రజల ఆందోళన



**మహాముత్తారం మే22 నవభూమి:** మహాముత్తారం మండలంలోని సింగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థ నిర్మించినటువంటి బిఎస్ఎన్ఎల్ టవర్ సిగ్నల్స్ రాక మూడు నెలల నుంచి ప్రజలు సమాచార వ్యవస్థ అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్క గ్రామాలకు సమాచార వ్యవస్థ నిలిచిపోవడం జరుగుతుందన్నారు. అత్యవసర సమాచారాన్ని అందించడానికి అందుబాటులో ఉన్న గ్రామాల్లోకి వెళ్లి ఫోన్ ద్వారా ఇతరుల కు సమాచారాన్ని అందియాల్సి వస్తుందన్నారు. మారుమూల ప్రాంతం సింగంపల్లిలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ కు సిగ్నల్ ఎప్పుడు ఉంటదో ఉండదో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోయారు. బిఎస్ఎన్ఎల్ లో పనిచేసే సిబ్బందిని సంప్రదించగా గత డిసెంబర్ సిగ్నల్ సమస్య వాస్తవమేనని 2జి నుండి 4జీ కనెక్షన్ ఏర్పాటు లో భాగంగా సిగ్నల్ సమస్య ఉందని తెలపడం జరిగిందన్నారు. త్వరగా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ ని అందుబాటులోకి తేవాలని, వెంటనే సమాచార వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవలు అద్భుతం







**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ ఆద్వర్యంలో నిత్య అన్నదానం అనగా తేది.15/05/2025 నుండి తేది.26/05/2025 వరకు12 రోజులు ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఏకధాటిగా కొనసాగుతుంది. పుష్కరాలలో బాగంగా గురువారం రోజున సుమారుగా 8000 మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించినట్లు అన్నదాన నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేసారు.ఎనిమిదవ రోజైన గురువారం రోజున వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నం రాంబాబు, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్,మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ లు పాల్గొని తన స్వంత హస్తాలతో భక్తులకు వడ్డించారు.ఈ సంధర్భంగానాయకులు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో మంచి సేవా కార్య క్రమాలు చేపడుతున్నారని,అన్ని వసతులతో, చల్లని వాటర్,రుచి కరమైన బోజనం,అల్పాహారం, డిన్నర్ చాలా అద్భుతంగా సేవలు చేస్తున్నారని నిర్వాహకులు అన్నదాన నిర్వహణ కమిటీ చైర్మన్ పవిత్రం శ్రీనివాస్,ముక్త శ్రీనివాస్,రేనుకుంట్ల శ్రీనివాస్,కటకం హరీష్,జిల్లా గవర్నర్ ఇళ్ళందుల కిషోర్ కుమార్,దొంతుల రాజేష్ లను అభినందించారు.

## ఎంపీ ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు







**కాటారం,మే 22 నవభూమి ప్రతినిధి:** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు గురువారం రోజున మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో కాటారం మండల బీజేపీ నాయకులు గారెపల్లి చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు.అనంతరం బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి గృహానికి వెళ్లి బీజేపీ కార్యకర్తలతో కలిసి భోజనం చేసారు. తదుపరి కార్యకర్తలతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన డాక్టర్.రఫీ, వారి కుటుంబసభ్యులు,మొలుగుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిల్ రెడ్డి లకు బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చందుపట్ల సునిల్ రెడ్డి,చల్లా నారాయణ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రావు,మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్,వివిధ మండలాల అధ్యక్షులు మనోజ్,పూర్ణచందేర్,శ్రీకాంత్,స్వామి యాదవ్,రవి,శ్రీశైలం,వివిధ మండలాల నుండి బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.